

# భద్రాచల రామదాసు
# సాహిత్యానుశీలన

సంపాదకులు : డా. జొన్నలగడ్డ భారతి

Scanned with CamScanner



# భద్రాచల రామదాసు

# సాహిత్యానుశీలన

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఖైరతాబాద్, హైదరాబాద్ - యు.జి.సి -
భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణా ప్రభుత్వం సహకారంతో నిర్వహించిన
జాతీయ సదస్సు సంచిక

సంపాదకులు
డా॥ జొన్నలగడ్డ భారతి

తెలుగుశాఖ
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఖైరతాబాద్, హైదరాబాద్
28. 10. 2016

Scanned with CamScanner

38. రామదాసు - దాక్షిణాత్య వాగ్గేయకారులు - ఎం. రామలక్ష్మి 211
39. భక్త రామదాసు జీవితం-భగవదనుగ్రహ లీలావిలాసం - డా॥ చిలుకూరి మధుసూదన్ రావు 218
40. భద్రాచల రామదాసు కీర్తనలు - రామతత్త్వోపాసన - డా॥ కె. సూర్యనారాయణ 222
41. దాశరథీ శతకం - సామాజిక విలువలు - డా॥ కె. కమల సుధారాణి 224
42. దాశరథీ శతకం - ఆత్మవిమర్శనం - డా॥ మట్టా సంపత్కుమార్ రెడ్డి 226
43. భక్త రామదాసు సంస్కృత కీర్తనలు - డా॥ జోషి సంతోష్ కుమార్ 228
44. రామదాసు శరణాగతి - డా॥ ఆర్. వరలక్ష్మి 232
45. దాశరథీ శతక ఆధ్యాత్మిక విస్ఫూర్తి - టేకుమళ్ళ వెంకటప్పయ్య 236
46. భక్తరామదాసు (అభి) వ్యక్తిత్వం - అనుశీలన - డా॥ డి.వి.ఎస్.డి. లక్ష్మి 240
47. దాశరథీ శతకం - సార్వకాలీన ధర్మాలు - బి. స్వప్న 243
48. భద్రాచల రామదాసు - దాశరథీ శతకం - కపిల భారతి 245
49. రామదాసు రచనలలో చారిత్రక సామాజిక అంశాలు - ఆలేటి పరంజ్యోతి 247
50. రామదాసు భక్తి కవిత్వం - తాత్త్విక విశ్లేషణ - డా॥ మన్నెమోని కృష్ణయ్య 251
51. దాశరథీ శతకం - సార్వకాలీనత - డా॥ వి. జయప్రకాశ్ 254
52. దాశరథీ శతకం - వ్యక్తిత్వ నిర్మాణం - డా॥ ఎ. రాజమల్లమ్మ 259
53. అంతర్జాల సినిమా మాధ్యమాలు - భక్తరామదాసు - డా॥ భారతి జొన్నలగడ్డ 261
54. భద్రాచల రామదాసు జీవితం - రచనలు - డా॥ బి. చిన్నవెంకటేశ్వర్లు 264
55. దాశరథీ శతకం - విభిన్న కోణాలు - నల్లమోతు సునీత, ఆచార్య చల్లా శ్రీరామచంద్రమూర్తి 266
56. దాశరథి శతకంలో ఆధ్యాత్మిక మానవతా విశ్లేషణ - డా॥ బోనాల మురళి 269
57. తెలంగాణ వాగ్గేయకారుడు - కంచర్ల గోపకవీంద్రుడు - డా॥ నమిలికొండ సునీత 271
58. దాశరథీ శతకం - సామాజిక ఆధ్యాత్మిక దృక్పథం - గడ్డం సత్యపాల్ రెడ్డి 275
59. రామదాసు - సమకాలీన వాగ్గేయకారులు - డా॥ మొరంగపల్లి శ్రీకాంత్ కుమార్ 277
60. దాశరథి శతకం - భక్త్యావేశం - డా॥ రాపోలు శ్రీనివాస్ 284
61. రామదాసు కీర్తనలు - ధ్వన్యనుకరణ వైచిత్రి - అట్టెం దత్తయ్య 289
62. రామదాసు రచనలు - వాల్మీక, అవాల్మీకములు - ఎ. మారుతి 295
63. శతక సాహిత్యం - దాశరథీ శతకం - మంగళగిరి శ్రీనివాసులు 298
64. రామదాసు కీర్తనలలో సీతమ్మ - గోదల టీరయ్య 301
65. రామదాసు రచనలు - భాష - ఎం. ఇందిర 304
66. రామదాసు శతకం - సామాజికాంశాలు - మహేందర్ బర్ల 306
67. రామయ్య దర్శనానికై చెరసాలలో గోపన్న విన్నపాలు - కె. నాగవేణి 309
68. దాశరథీ శతకం - మానవీయత - పి. పద్మ 311
69. శ్రీరామ హృదయబీజం - రామదాసు కీర్తనలు - పర్వతరాజు శివకుమార్ 314
70. దాశరథీ శతకం - కంచెర్ల గోపన్న - కొంపల్లి సైదులు 316
71. దాశరథీ శతకం - ఆధ్యాత్మిక సందేశం - చిలుకూరి సోమయాచారి 318
72. భక్తరామదాసు రచనల్లో ఛందస్సు, అలంకార విశేషాలు - అద్దూరి సమ్మయ్య 320
73. దాస సాహిత్యంలో భద్రాద్రి రామదాసు వైశిష్ట్యం - ఉండేటి స్రవంతి 323
74. రామదాసు భక్తగానామృత తత్త్వం - వి. వేణు 326
75. రామదాసు కీర్తనల్లో రమణీయత - తిరునగరి శరత్‌చంద్ర 328
76. పాల్వంచ పరగణా పాలకునిగా కంచర్ల గోపన్న - అంజి చేవెళ్ళ 331
77. భద్రాచల రామదాసు కీర్తనలు (పట్టిక) 334




ISBN 978-81-931105-3-9



Scanned with CamScanner

# రామదాసు - దాక్షిణాత్య వాగ్గేయ కారులు

సంగీతమన్నది ఒక జాతి యొక్క జీవనాడుల స్పందన వల్ల పుడుతుంది వాగ్గేయకారులు దానిని క్రమంతో నిబంధిస్తారు. - మిక్కెల్ గ్లింకా.

సంఘ జీవియైన మానవుడు తాను సుఖానందానుభూతిని పొదినపుడో లేదా ఇతరులకు తన అనుభూతిని పంచాలనుకున్నపుడో చేసే ప్రదర్శన అతని సమస్త శరీరానికే సంబంధించినదై యుండి నర్తనానికి, గేయానికి దారితీస్తుంది. క్రమంగా ఆటలు దృశ్యకళలుగా, పాటలు శ్రవ్యకళలుగా ఆవిర్భవిస్తాయి. వీటిలో శ్రవ్య కళారూపాలు అనగల పాటలనుండే ధ్వనినాదాలు గుణంగా గలధాతువే ప్రాతిపదికగా విస్తృతి పొందినది గానము. అర్థభావాలు జీవంగా గలవి కావ్యముగా వికాసం చెందింది.

ధ్వని సంకేత సహకారం లేనిదే శబ్దార్థాలకీ స్వరప్రస్తారానికీ తావే లేదు కాబట్టి ఆ రెండింటి తోనే వాగ్వ్యవహార ముంటుంది. అది ఉద్వేగాలచేత ప్రేరేపించబడినపుడు ఒక విశిష్టగతిని సాగి రాగ, తాళ, నాద, లయ గతులుగా రెక్కలు విప్పుకొని స్వేచ్ఛా విహారం చేస్తుంది. ఇలా శ్రావ్యములైన గాన కావ్య కళల్లో కావ్య కళకు చెందిన గద్య పద్య భేదాలు రెండు విధాలు. ఇందులో పద్య కవిత అనంతమైన చంధో వైవిధ్యాన్ని కూర్చుకొని అక్షరగణ, మాత్రా గణాల సంయోజనంతో వృత్తులుగాను, జాతి, ఉపజాతులుగాను పలువిధాల వ్యక్తమై రసాభిముఖమైంది. ఇలా లయ తాళ విన్యాసంగల పద్య కవితకు గానాంశ కూడా తోడై పద్య కవిత నుండి పద కవితా శాఖ వేరుగా రూపుదిద్దుకోగా, గద్య కవిత గానాంశను చేర్చుకొని వచన సంకీర్తనానికి దారి తీసింది. కావ్య, గాన కళల మేళగింపుతో రూపుదిద్దుకొన్న సంకీర్తన పదకవితా ప్రక్రియ నర్తన కళను కూడా కలుపుకొన్నది. తెలుగులో ఈ ప్రక్రియకు పరికల్పకులు తాళ్ళపాక కవిత్రయమనదగిన తాళ్ళపాక అన్నమాచార్యులు, తాళ్ళపాక పెద తిరుమలాచార్యులు, తాళ్ళపాక చినతిరుమలాచర్యులు. వీరి పదకవితలలో మెనసూపిన భక్తి, సంగీత, నృత్యాంశములే రామదాసు భజన సంకీర్తన పద్ధతిగాను, నృత్య సంగీతముల విశ్లేషించి కొన్ని క్షేత్రజ్ఞుల పదాభినయ పద్ధతిగాను, విశుద్ధమయిన సంగీత కళాప్రస్తారమునకనువైన త్యాగరాజాదుల 'కృతి' రచనా పద్ధతిగాను వికసించి తెలుగువారి కళాసౌరభాన్ని దశదిశలా గుబాళింపజేసినది.

వాగ్గేయకారుడు అంటే :

"వాచం గేయం చ కురుతే యస్సవాగ్గేయ కారకః" - సంగీత సంప్రదాయ ప్రదర్శిని.

సంగీత సంప్రదాయజ్ఞులు శబ్దరూపమైన సాహిత్యమును 'మాతు' అని స్వరరూపమైన వర్ణమెట్టును 'ధాతు' అని అందురు. ఈ రెండింటిని సమన్వయపరచి సహృదయ రంజకముగ కృతులు రచించువాడు వాగ్గేయకారుడు. సంగీతమనగా కేవలం స్వరప్రస్తారముతో రాగమాలపించుటకాదు. మనోహర భావ సంపన్నమై, ప్రసన్నమైన పదములతో కూడుకున్న సాహిత్యముతో సమ్మేళనము పొందినపుడు అది అపాతమధురమై హృదయమును ఆనందతరంగితము గావించును. కావున సంగీత సాహిత్య మర్మజ్ఞుడైన కళాకారుడే ఉత్తమ వాగ్గేయకారుడనిపించుకొనును. స్వరసంచారము, మూర్ఛనలు, గమకములు, సంగతులు, మొదలైన గాన ప్రక్రియలో లయబద్ధముగా కీర్తనలు ఆలాపించినచో శ్రుతి మధురముగ ఉండును.

---

**శ్రీమతి ఎం. రామలక్ష్మి**
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, బేగంపేట, హైదరాబాద్ :ఫోన్ - 98480 47832

Scanned with CamScanner



# భద్రాచల రామదాసు సాహిత్యానుశీలన

సంపాదకులు : డా. జొన్నలగడ్డ భారతి

Scanned with CamScanner

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. భద్రాచల రామదాసు - భక్త జీవితం | - ఆచార్య రవ్వా శ్రీహరి | 7 |
| 2. రామదాసు సాహిత్యం ద్వారా ఆధ్యాత్మిక మానవుని నిర్మాణం | - ఆచార్య కసిరెడ్డి | 14 |
| 3. రామదాసు సాహిత్య సమీకరణం - అవశ్య కర్తవ్యం | - ఆచార్య వెలుదండ నిత్యానంద రావు | 18 |
| 4. భక్త రామదాసు (కంచర్ల గోపన్న) | - ఆచార్య జి. అరుణకుమారి | 27 |
| 5. భద్రాచల రామదాసు - చారిత్రక సామాజికాంశాలు | - డా॥ సంగనభట్ల నరసయ్య | 30 |
| 6. భద్రాచల రామదాసు - భక్తి సంప్రదాయం | - డా॥ పిల్లలమర్రి రాములు | 38 |
| 7. దాస సాహిత్యము | - డా॥ కె. కోదండరామాచార్య | 42 |
| 8. పద్య - పద కవితల వారధి - భక్తరామదాసు | - డా॥ ప్రభల జానకి | 48 |
| 9. దాశరథి శతకం - రామదాసు కవితా వైశిష్ట్యం | - డా॥ తిరునగరి | 52 |
| 10. రామదాసు కీర్తనా వైభవం | - డా॥ తెన్నేటి నాగరంజని | 54 |
| 11. శ్రీరామదాసు కీర్తనలు - సంగీతం | - డా॥ శేషలత | 63 |
| 12. శ్రీరామ నీనామ మేమి రుచిరా... | - డా॥ సాగి కమలాకర శర్మ | 69 |
| 13. తెలుగు వాగ్గేయకారుల్లో రామదాసు స్థానం | - డా॥ పి. వారిజారాణి | 75 |
| 14. రామదాసు సాహిత్యం - విశిష్టాద్వైత స్వరూపం | - డా॥ సిహెచ్. లక్ష్మణచక్రవర్తి | 82 |
| 15. దాస సాహిత్యం - రామదాసు - ప్రభావం | - డా॥ వి. త్రివేణి | 89 |
| 16. రామదాసు సంస్కృత కీర్తనలు - భావనర్తనలు | - డా॥ తాడేపల్లి పతంజలి | 101 |
| 17. రామదాసు కీర్తనల్లో వ్యాజస్తుతి | - డా॥ పి. లలితావాణి | 114 |
| 18. శ్రీభద్రాచల రామదాసు కీర్తనలు-గోస్వామి తులసీదాసు (వినయ్ పత్రిక) భజనలు తులనాత్మక అనుశీలన | - డా॥ పేరిశెట్టి శ్రీనివాసరావు | 119 |
| 19. దాశరథీ శతకం - అలంకార సౌరభం | - డా॥ పి.వి. ఉమాశశి | 124 |
| 20. రామదాసు జీవితం - రచనలు | - జి. సుకన్య | 130 |
| 21. రామదాసు రచనలు - రామాయణ విశేషాలు | - డా॥ కాకునూరి సూర్యనారాయణమూర్తి | 134 |
| 22. రామదాసు శతక సంకీర్తనలు - భక్తిరస నిర్వహణ | - డా॥ జె. భారతి | 146 |
| 23. శ్రీరామదాసు కవిత్వంపై విశిష్టాద్వైత ప్రభావం | - డా॥ వై. కామేశ్వరి | 151 |
| 24. రామదాసు గారి 'రాముడు' | - డా॥ పత్తిపాక మోహన్ | 155 |
| 25. కంచర్ల గోపన్న సాహిత్యం - భాషా నిర్మాణాంశాలు | - ఎం. నారాయణ శర్మ | 158 |
| 26. గోపన్న దర్శించిన శ్రీరాముడు | - డా॥ ఎం. రమేష్ బాబు | 164 |
| 27. రామదాసు కీర్తనలు - ఛందచ్ఛాయలు | - ఎన్. మృదుల | 167 |
| 28. దాశరథి శతకం - అలంకార సమీక్ష | - డా॥ జి. శ్రీనివాస రావు | 173 |
| 29. తక్కువేమి మనకు... | - డా॥ ఇనగంటి భాగ్యరేఖ | 177 |
| 30. భక్త రామదాసు - అన్నమయ్యల భావుకత | - డా॥ వి.వి. సుబ్బారావు | 182 |
| 31. దాశరథీ శతకం - ఆధ్యాత్మిక సామాజిక కోణాలు | - డా॥ జె. అనూరాధ | 187 |
| 32. రామదాసు సాహిత్యం - భక్తియోగం | - డా॥ పేరాల స్వరాజ్యలక్ష్మి | 192 |
| 33. దాశరథీ శతక వైశిష్ట్యము | - డా॥ జి. స్వర్ణలత | 197 |
| 34. దాశరథీ శతకం - మానవీయ విలువలు | - డా॥ ఎన్. దీపిక | 200 |
| 35. భక్త రామదాసు - భక్తి తత్త్వం | - డా॥ పి. విజయ్‌కుమార్ | 204 |
| 36. ఇదిగో భద్రాద్రి గౌతమి అదిగో... | - నందూరి అనంతలక్ష్మి | 206 |
| 37. రామదాసు కీర్తనలు - భక్తిరస నిర్వహణ | - అవధానం సుజాత | 208 |





Scanned with CamScanner

# రామదాసు కీర్తనలు - ఛందచ్ఛాయలు

సంగీత ప్రపంచంలో రామదాసు కీర్తనలు శాశ్వతంగా నిలిచిపోయినట్లే, సాహిత్య జగత్తులోనూ సుస్థిరంగా నిలిచిపోతాయి. రామభక్తిని, ఆధ్యాత్మిక ఔన్నత్యాన్నీ చాటిచెప్పడానికి ప్రయోగించిన ఛందస్సులు, అలంకారాలు, వ్యావహారిక పదాలు ఆయనను ప్రజా వాగ్గేయకారునిగా నిలబెడతాయి. ఈ కీర్తనలు పద సాహిత్యంలోనూ, భక్తి సాహిత్యంలోనూ రామదాసుకు ప్రముఖ స్థానాన్నిస్తాయి.

17వ శతాబ్ది వరకు కీర్తనలు, కృతులు పదాలకు పర్యాయపదాలుగానే ప్రయోగింపబడ్డాయి. (చంద్రశేఖరరావు, మధుర, 2009: 58)

**1. పదం :** 'పదం సంస్కృత ప్రాకృతాలలోగానీ దేశభాషలలోగానీ రచింపబడి, భావం, రసం, శయ్య మొదలైన కావ్య సామాన్య గుణాలతోనే కాకుండా దైవిక మానుష రచనా పవిత్రమై ఉండాలన్నది లాక్షణికుల' అభిప్రాయం. (లీలావతి, పొన్నా: 2012:7) సంగీత ప్రాధాన్యంతోపాటు సాహిత్య ప్రాధాన్యం కలిగి, దైవాంశ సంభూతుల చేతిలో సృజింపబడిన రచనలే 'పదాల'న్నది లక్షణకర్తల భావనగా తెలుస్తున్నది. తెలుగు భాషలోని ఈ పదకవితలు దేశికవితాశాఖకు చెందినవి. ఇవి మాత్రాఛందస్సుల్లో ఒదిగి మరింత గాన యోగ్యతను సాధించుకున్నాయి.

లక్షణ భేదాన్ని అనుసరించి పదాలు మూడు రకాలు:

1.1. వృత్తపదం

1.2. నిబంధపదం

1.3. అనిబంధ పదం

**1.1. వృత్తపదాలు :** పదంలోని చరణాలు, నాలుగేసి పాదాలను కలిగి ఉన్నట్లయితే వాటిని వృత్త పదాలంటారు.

ఉదా: ఇందిరాహృదయారవిందాధిరూఢా
ఇందిరాకార సానంద రామప్రభో!
ఎందునేఁ జూడ మీ సుందరానందముల్
కందునో కన్ను లింపొంద రామప్రభో! (పాహిరామప్రభో .....)

ఇటువంటి వృత్తపదాలు రామదాసు కీర్తనల్లో అధికంగానే కనిపిస్తాయి. ఈ వృత్తపదాలలో మూడు భేదాలను గమనించవచ్చు.

1.1.1. సమ వృత్తపదం

1.1.2. అర్ధ సమ వృత్తపదం

1.1.3. విషమ వృత్తపదం

ఎన్. మృదుల
అధ్యాపకులు, తెలుగుశాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్. ఫోన్ : 9441 408 393

Scanned with CamScanner